**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేది : 19 జనవరి, 2022.**

జనవరి 26న ఢిల్లీలో జరుగనున్న గణతంత్ర వేడుకలలో ఆంధ్రప్రదేశ్ శకటాన్ని అనుమతించకపోవడం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటి తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నది.

75 సంవత్సరాల స్వాతంత్ర్యోద్యమ అమృత ఉత్సవాలు జరుగుతున్న సందర్భంలో తెలుగు రాష్ట్రాల నుండి శకటాలను అనుమతించకపోవడం కేంద్ర ప్రభుత్వ వివక్షతను వెల్లడి చేస్తున్నది. దక్షిణాది రాష్ట్రాల నుండి ఒక్క కర్ణాటక మినహా మరే ఇతర రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం లేదు. దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతిబింబంగా ఉండాల్సిన ఈ రిపబ్లిక్‌డే ఉత్సవాలను బిజెపి పాలిత రాష్ట్రాలకు మాత్రమే పరిమితం చేసి తన మతోన్మాద అజెండాకు అనుకూలంగా మార్చడం క్షమించరాని నేరం. కేరళ నుండి నారాయణ గురు, బెంగాల్ నుండి సుభాష్ చంద్రబోస్ శకటాలను కూడా అనుమతించకపోవడం స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ వివక్షాపూరిత వైఖరిని ఖండించాలని ప్రజాతంత్రవాదులకు, లౌకికవాదులందరికీ సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి విజ్ఞప్తి చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించి మన రాష్ట్రం నుండి 26వ తేదీ పెరేడ్‌లో శకటం పాల్గొనేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి